ఏపి జూనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ 2023 పోటీల నిర్వహణ విజయవంతం కావాలి : కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జూనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ 2023 పోటీలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్ మరియు ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ సంయుక్తంగా ఉమ్మడి చిత్తూరు జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల జూలై 28 నుండి జూలై 31వ తేదీ వరకు శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ నందు నిర్వహిస్తున్న నేపథ్యంలో కార్యక్రమం విజయవంతం కావాలని తిరుపతి జిల్లా కలెక్టర్ కె వెంకటరమణారెడ్డి వారు ఆకాంక్షించారు. బుధవారం ఉదయం ఉమ్మడి చిత్తూరు జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆనంద రెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి పి రామకృష్ణయ్య సూచనల మేరకు ట్రెజరర్ శివయ్య మరియు అసోసియేషన్ సభ్యులు మునిస్వామి రిటైర్డ్ మేనేజర్ ఆంధ్రా బ్యాంక్ తదితర సభ్యులు, లీడ్ బ్యాంకు మేనేజర్ సుభాష్ జిల్లా కలెక్టర్ గారిని కార్యక్రమ ముగింపు సభ ముఖ్య అతిథిగా ఆహ్వానించగా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జూనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ 2023 పోటీలలో వివిధ జిల్లాల నుండి వచ్చే క్రీడాకారులకు పోటీల నిర్వహణ తిరుపతి జిల్లాలో నిర్వహించడం ఎంతో సంతోషించదగిన విషయమని, కార్యక్రమం విజయవంతం కావాలని తెలిపారు.

కర్ణాటక సత్రాల నిర్మాణాలపై టీటీడీ ఈవో సమీక్ష

విశాలాంధ్ర - తిరుమల : తిరుమలలోని కర్ణాటక సత్రాల నిర్మాణాల అభివృద్ధి పనుల పురోగతిపై టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి, కర్ణాటక రాష్ట్ర రవాణా, దేవాదాయ శాఖల మంత్రి రామలింగారెడ్డితో కలిసి బుధవారం అన్నమయ్య భవన్‌లో సమీక్ష నిర్వహించారు. ముందుగా టీటీడీ చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పనుల పురోగతిని తెలియజేశారు. ఈ ఏడాది డిసెంబర్‌లోగా పనులు పూర్తవుతాయని వివరించారు. కర్ణాటక స్టేట్ ఛారిటీస్ ప్రతినిధులు తమ డిజైన్లతో పాటు బ్లాక్ ఎ, బి భవనాలు, కల్యాణ మండపంలో గల గదుల వివరాలతో కూడిన ప్రణాళికను తెలియజేశారు. షెడ్యూల్ ప్రకారం పనులు పూర్తి చేసేందుకు అవసరమైన డిజైన్లను సకాలంలో అందించాలని కర్ణాటక రాష్ట్ర అధికారులను టీటీడీ ఈవో కోరారు. ఆలస్యం చేయకుండా టీటీడీకి అవసరమైన సమాచారం అందించాలని కర్ణాటక మంత్రి తమ ఎండోమెంట్ అధికారుల బృందాన్ని ఆదేశించారు. కర్ణాటక ప్రభుత్వం 2021 డిసెంబర్ 27న రూ.220 కోట్ల వ్యయంతో కర్ణాటక సత్రాల అభివృద్ధి కోసం తిరుమలలో గల స్థలాన్ని టీటీడీకి అప్పగించింది. ఈ భవనంలో మొత్తం 242 గదులతో రెండు బ్లాకులు, 12 డార్మిటరీలు, ఒక కల్యాణమండపం, ఒక సూట్ బ్లాక్, 86 గదులతో కూడిన పాత బ్లాక్ ఉన్నాయి. ఈ సమీక్షలో కర్ణాటక దేవాదాయ శాఖ కార్యదర్శి రాజేంద్ర కటారియా, కమిషనర్ డాక్టర్ బసవరాజ్ తో కూడిన అధికారుల బృందం, టీటీడీ ఎలక్ట్రికల్ డీ ఈ రవిశంకర్ రెడ్డి, డెప్యూటీ ఇఈ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ క్రైమ్ బాధితునికి సకాలంలో న్యాయం

విశాలాంధ్ర - తిరుపతి : సైబర్ నేరం ద్వారా పోగొట్టుకున్న రూ. 1,56,092/- మొత్తం నగదును వాపసు చేయించిన తిరుపతి సైబర్ క్రైమ్ పోలీసులు. జిల్లా ఎస్పీ శ్రీ పి.పరమేశ్వర రెడ్డి ఐపియస్. ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ కేసును చేదించి, వివరాలను వెల్లడించిన సైబర్ సెల్ సీఐ రామచంద్ర రెడ్డి. తిరుపతి జిల్లా, పరిధిలోని, నందు కాపురంఉండు , రమేష్ తన యూనియన్ బ్యాంకు అకౌంట్ నుంచి 30-06-2023వ తేదీన అతని మొబైల్‌కు తన ఖాతా నుండి 17,500/- రూపాయలు లావాదేవీ జరిగిన ట్టు మెసేజ్ రాగా , అతను వెంటనేవెళ్లి తన ఖాతాను చెక్ చేసుకోగా సదరు బ్యాంక్ అకౌంట్ నుండి మొత్తం 1,56,092/- రూపాయలు పోయినట్లుగా గుర్తించడం జరిగింది. వెంటనే అప్రమత్తమైన బాధి తుడు తిరుపతి సైబర్ క్రైమ్ లాబ్ ఆఫీస్ కు వెళ్లి ఫిర్యాదు చేశారు. వెంటనే సదరు ఫిర్యాదుపై స్పందిం చిన సీఐ జిల్లా ఎస్పి శ్రీ పి. పరమేశ్వర రెడ్డి ఐపీఎస్., గారికి కేసు పుర్వపలాలను వివరించగా, ఎస్పీ గారు త్వరగాఅన్ని కోణాల్లో కేసును దర్యాప్తు చేసి బాధితుడు పోగొట్టుకున్న మొత్తం నగదును తిరిగి రిఫండ్ చేయండని ఆదేశాలు ఇచ్చారు. సైబర్ ల్యాబ్ ఇన్స్పెక్టర్ రామచంద్ర రెడ్డి అధ్వర్యంలో ఉన్న సైబర్ క్రైమ్ నిపుణులు రంగంలోకి దిగి, ఫిర్యాదుదారుని బ్యాంకు అకౌంట్ స్టేట్మెంట్ వివరాలను(ఫ్రాడ్ ట్రాన్సాక్షన్స్ డీటెయిల్స్) తీసుకొని ఆ ట్రాన్సాక్షన్స్ అన్ని కూడా ట్రాన్సక్షన్ నుండి అమెజాన్ వాలెట్ కి వెళ్లినట్లుగా గుర్తించి, నందు ఫిర్యాదును నెంబరు (20207230018554) గా అప్లోడ్ చేయడం జరిగి నది. తరువాత వెంటనే నోడల్ అధికారులతో మాట్లాడి మోసపూరిత నగదును స్తంభింప చేపించడం జరిగింది. ఈ రోజు 26-07-2023 వ తేదిన మొత్తం నగదును తిరిగి బాధితుని బ్యాంకు ఖాతాలో జామచేయడం జరిగింది. తిరుపతి జిల్లా ప్రజలు ఎవరయినా సైబర్ క్రైమ్ బారిన పడినట్లయితే అధైర్య పడకుండా వెంటనే పోలీస్ పెరేడ్ మైదానం నందు ఉన్న సైబర్ క్రైమ్ ఆఫీస్ కు వెళ్లవలసినదిగా కోరారు. సైబర్ క్రైమ్ కు గురైన వారు గోల్డెన్ అవర్ 24 గంటల లోపు సైబర్ క్రైమ్ ఆఫీస్ కు వెళ్ళినట్లయితే మీకు న్యాయం జరిగే అవకాశం మెండుగా ఉంటుంది లేదా మీరు అందుబాటులో లేనట్లయితే వెంటనే 1930 నెంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చును లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ www.cybercrime.gov.in లో ఫిర్యాదు చేయాలని ఈ సందర్భంగా తిరుపతి జిల్లా ఎస్పీ పి. పరమేశ్వర రెడ్డి ఐపీఎస్., గారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

తిరుపతి జిల్లా ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలుగా ఎస్.పురుషోత్తం రెడ్డి, ఎన్ .శివ ఎన్నిక

విశాలాంధ్ర - తిరుపతి: తిరుపతి జిల్లా ఆటో యూనియన్ ప్రథమ మహాసభ 2వ రోజు గందమనేని శివయ్యభవన్‌లో పురుషోత్తం రెడ్డి అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాఏ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి కేదారి రాధాకృష్ణ హాజరై తిరుపతి జిల్లా నూతన ఆటో యూనియన్ కమిటీని 31 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా. ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కేదారి రాధాకృష్ణ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వాలు పోటీపడి పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలపై చెస్ చార్జీలు పేరుతో ట్రాన్స్పోర్ట్ కార్మికులను దోచుకుంటున్నాయి తక్షణమే ధరలు నియం త్రించి ఆటో కార్మికులు ఆదుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాల శ్రీకారం చుడతామని రాబోయే ఎన్నికల్లో ఈ ప్రభు త్వాలకు గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. తిరుపతి జిల్లాలో ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ఆటో కార్మికుల సమస్యలపై నిరంతరం పనిచేయాలని పిలుపునిచ్చారు. నూతన కమిటీ ఎన్నిక. గౌరవ అధ్య క్షులుగా కేదారి రాధాకృష్ణ అధ్యక్షులుగా. ఎస్ పురుషోత్తంరెడ్డి(నారా యణవనం) ఉపాధ్యక్షులు. నారాయణ (గూడూరు). ప్రమీల. (తిరుపతి) ప్రధాన కార్యదర్శి ఎన్ . శివ (తిరు పతి). సహా యక కార్యదర్శి శ్రీనివాసులు .(చంద్రగిరి)ఎం. వెంకటేష్ (తిరుపతి). కోశాధికారి .కంబాల సూరి (తిరుపతి) మిగిలిన వారిని జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఈ మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

అక్రమ అరెస్టులతో టిడిపి నాయకులు ను భయపెట్టలేరు: పులివర్తినాని

విశాలాంధ్ర - చంద్రగిరి : వైకాపా నాయకులు అధికార జులుం ప్రదర్శిస్తూ అధికారాన్ని అడ్డం పెట్టుకొని అక్రమ కేసులు పెట్టించటంతో టిడిపి నాయకులు భయపడరని రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తారని చిత్తూరు పార్లమెంటు అధ్యక్షులు చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జి పులివర్తి నాని పేర్కొన్నారు. రెడ్డివారిపల్లెలో అక్రమ ఇసుక రవాణాను అడ్డుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులుపై కేసులు పెట్టించి జైలుకు పంపించారని తెలిపారు. న్యాయం ఎప్పటికైనా గెలుస్తుందని అరెస్టు అయిన టిడిపి నాయకులు కు బుధవారం కోర్టులో ఊరట లభించింది. చంద్రగిరి మండలం, రెడ్డివారి పల్లెలో ఇసుక అక్రమ రవాణా చేస్తుండగా గ్రామస్తులతో కలిసి అడ్డుకుని నిరసన తెలిపిన 24 మంది టీడీపీ నాయకులపై పోలీసులు నాన్ బెయిలబుల్ కేసులు బనాయించడం దుర్మార్గమని తెలుగుదేశం పార్టీ చిత్తూరు జిల్లా పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని మండిపడ్డారు. బుధవారం టీడీపీ నాయకులు మణి యాదవ్, శ్రీకాంత్ లు బెయిల్ పై తిరుపతి సబ్ జైలు నుంచి విడుదలయ్యారు. ఈ సందర్భంగా పులివర్తి నాని ఆధ్వర్యంలో పార్టీ నాయకులు వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం పులివర్తి నాని మీడియాతో మాట్లాడారు. అక్రమ కేసులు బనాయించడమే కాకుండా మణియాదవ్, శ్రీకాంత్ లను జీపులో తరలిస్తూ వారిపై విచక్షణా రహితంగా దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. ఈ అరాచక పాలనకు ప్రజలు తగిన గుణ పాఠం చెపుతారని అన్నారు. అక్రమ కేసులకు టిడిపి శ్రేణులు భయపడవని స్పష్టం చేశారు. అక్రమాలపై పోరాడుతున్న నాయకులు, కార్యకర్తల శ్రమ వృధాకాదన్నారు. అన్నివేళలా పార్టీ అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాలో తప్పులు సరిదిద్దండి : ఆర్డీవో

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: ఓటర్ల జాబితాలో నిర్దేశించిన గడువులోగా తప్పులు సరిదిద్దాలని శ్రీకాళహస్తి ఆర్డీవో, పురపాలక సంఘం ప్రత్యేక అధికారి కేఎస్ రామారావు ఆదేశించారు. శ్రీకాళహస్తి పురపాలక సంఘం కార్యాలయంలో బుధవారం ఆయన సూపర్ వైజర్లు, బీఎల్వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేఎస్ రామారావు మాట్లాడుతూ... బీఎల్వోలు ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ల జాబితా సరిచూడాలన్నారు. జీరో తలుపు నెంబర్లను గురువారం సాయంత్రం లోగా గుర్తించాలన్నారు. ఒకే తలుపు నెంబరులో 10 మంది ఓటర్లు కన్నా ఎక్కువ ఉంటే... ఓటర్లను గుర్తించి అవసరమైన చర్యలను తీసుకోవాలన్నారు. అదేవిధంగా 80/100 ఏళ్ల పై బడిన ఓటర్లను కూడా గుర్తించాలన్నారు. చిరునామాలో తప్పులు ఉన్నా... మార్పు ఉన్నా ఫాం-8లో నమోదు చేయాలన్నారు. ఓటర్ల జాబితా పరిశీలనలో సూపర్ వైజర్లు బీఎల్వోలతో సమన్వయం చేసుకొని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో కమిషనరు బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల సర్వేలో బి.ఎల్.ఏలకు సమాచారం ఇవ్వండి : కమిషనర్

విశాలాంధ్ర - తిరుపతి : ఓటర్ల సర్వేకి వెల్లేటప్పుడు బూత్ లెవల్ ఆఫీసర్స్(బి.ఎల్.ఓ) తమ వెంట గుర్తింపు పొందిన జాతీయ రాజకీయ పార్టీల తరుపున నియమించిన బూత్ లెవల్ ఏజెంట్స్(బి.ఎల్.ఏ) లకు సమాచారం ఇచ్చి తమతో తీసుకెల్ల వచ్చుని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్, తిరుపతి నియోజకవర్గం ఓటర్ల నమోదు అధికారి హరిత ఆదేశాలు జారీ చేశారు. తిరుపతి నియోజకవర్గంకు సంబంధించి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధు లతో బుధవారం తిరుపతి నియోజకవర్గం ఓటరు నమోదు అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్, తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా తెలుగుదేశం పార్టి ప్రతినిధులు మాట్లాడుతూ తమ పార్టీ తరుపున పంపించిన బి.ఎల్. ఏలకు కొన్ని ప్రాంతాల్లో సర్వేకు వెల్లేటప్పుడు, సరైన సమాచారం ఇవ్వడం లేదని తెలపడంతో స్పందించిన కమిషనర్ బి.ఎల్.ఏలకు, సూపర్ వైజర్లకు ఆదేశాలు జారీ చేస్తూ తిరుపతి నియోజకవర్గంలో ఇంటింటికి జరిగే ఓటర్ల సర్వేకు వెల్లెటప్పుడు, ఇప్పటికే వైసిపి, టిడిపిల తరుపున రెకమెండ్ చేసిన బి.ఎల్.ఏలకు సమాచారం ఇవ్వాలన్నారు. అదేవిధంగా ప్రతి ఇంటిం టికి వెళ్లి ఆ ఇంట్లో వారి ఓటర్ల వివరాలను, మన దగ్గరున్న ఓటర్ల లిస్ట్ తో సరి చూసుకోవాలని, 18 సంవత్సరాలు నిండిన వారు ఆ ఇంట్లో వుంటె, వారిని ఓటర్లుగా నమోదు చేయించాలన్నారు. అదే ఇంట్లో ఓటరుగా వుండి మృతి చెంది వుంటె, ఆ ఇంట్లోని వారి కుటుంబికుల నుండి ఫామ్ ధరఖాస్తూ చేయించి, మృతి చెందిన ఓటరుని తొలగించాలన్నారు. ఓటర్ల నమోదులో గాని, తీసి వేయడంలో గాని చట్టబద్ధత పాటించాలని, ఏవైన తప్పులు జరిగితే చట్ట ప్రకారం కఠిన చర్యలకు గురి కావల్సి వస్తుందని కమిషనర్ హరిత హెచ్చరించారు. రాజకీయ పార్టీల ప్రతిని ధులతో మాట్లాడుతూ మీరు రెకమెండ్ చేసిన బి.ఎల్.ఏలకు సంబంధించిన అన్ని వివరాలతో కూడిన పోటో ఐ.డిని క్రియేట్ చేసి పంపించాలన్నారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, తిరుపతి నియోజకవర్గం ఏ.ఇ.ఆర్వోలు అర్బన్ ఎమ్మార్వో వెంకటరమణ, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, డిప్యూటీ తాసీల్దార్ జీవన్ పాల్గొన్నారు.

గాలి మునిలక్ష్మమ్మకు ఘన నివాళులు

విశాలాంధ్ర పుత్తూరు టౌన్: పుత్తూరు పట్టణ టీడీపీ అధ్య క్షులు శ్రీ గాలి జీవరత్నం నాయుదు గారి మాతృమూర్తి గాలి మునిలక్ష్మమ్మ కర్మక్రియల సందర్భంగా నేడు ఆమె చిత్రపటానికి తెలుగుదేశం శ్రేణులు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీల కులు డా.చెన్నూరు సుధాకర్ బాబు, పుత్తూరు ఏఎంసీ మాజీ ఛైర్మన్ భీమినేని చిట్టిబాబు, చిత్తూరు పార్లమెంటు టీడీపీ ఉపా ధ్యక్షులు గంజి మాధవయ్య, అధికార ప్రతినిధి చినబాబు, పుత్తూరు మున్సిపల్ మాజీ ఛైర్మన్ యుగంధర్, మాజీ వైస్ ఛైర్మన్ ఏ.ఆనంద్, బి.భాస్కర్, టీడీపీ మండలాధ్యక్షులు జానా వెంకటయ్య(వడమాలపేట), డి.రవికు మార్(పుత్తూరు రూరల్), జి.రమేష్ బాబు(నగరి పట్టణం), ప్రధానకార్యదర్శులు హేమావతి (వడమాల పేట) ఎన్.ఎన్.ధనపాల్(పుత్తూరు పట్టణం), టీఎన్టీయూసి అధ్యక్షుడు ఆర్.మాధవనాయుడు, బీసీ సెల్ అధ్యక్షుడు షణ్ముగరెడ్డి, తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి (లక్ష్మీ ప్రసన్న), తెలుగు యువత మీడియా కోఆర్డినేటర్ డి.జి. ధనపాల్, మండల మాజీ అధ్యక్షుడు కరుణా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ మారణకాండకు బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే

విశాలాంధ్ర - వెంకటగిరి : మణిపూర్‌లో కుకీ గిరిజన తెగకు చెందిన ఇద్దరు మహిళలను మే 4న నగ్నంగా ఊరేగించి, సామూహిక అత్యాచారం సంఘటనను ఖండిస్తూ రైతు కూలీ సంఘం (ఆంప్ర),స్త్రీ విముక్తి సంఘటనల ఆధ్వర్యంలో బుధవారం వెంకటగిరి పట్టణంలో నిరసన ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా స్త్రీ విముక్తి సంఘటన రాష్ట్ర కమిటీ సభ్యురాలు కె.అజిత మాట్లాడుతూ మణిపూర్ మహిళలపై అమాన వీయ దౌర్జన్యకాండకు కారకులైన వారందరినీ కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మోదీ ప్రభుత్వం దోషు లకు వత్తాసుగా నిలబడడం సిగ్గుచేటన్నారు. ఆదివాసి మహిళ అయిన రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము మౌనాన్ని వీడి గిరిజనుల రక్షణకు పూనుకోవాలన్నారు. రైతు కూలీ సంఘం (ఆంప్ర) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వివి రమణయ్య మాట్లాడుతూ మణిపూర్‌లో జాతుల మధ్య ఉన్న ఘర్షణలను కేంద్ర రాష్ట్ర బిజెపి పాలకులు మతవిద్వే షాలుగా పెంచి పోషించడంలో మునిగి తేలుతున్నా రన్నారు. అటవీ, ఖనిజ సంప దను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టాలని కేంద్ర ప్రభుత్వ కుట్ర చేస్తోంద న్నారు. దీనికి వ్యతిరేకంగా పోరాడుతున్న ఆదివాసి తెగల ప్రజలను భయపెట్టేందుకు మెజారిటీగా ఉన్న మెయిటీలను రెచ్చగొట్టా రన్నారు. గిరిజన గ్రామాలు తగల బెట్టించారు. ఈ మారణకాండలో వందల మంది గిరిజనులు బలయ్యారు. తక్షణమే మెయిటీ,కుకీ ప్రజల మధ్య ఘర్షణను నివారించి శాంతిని నెలకొల్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతుకూలీ సంఘం జిల్లా నాయకులు జి కృష్ణారెడ్డి, ప్రజాతంత్ర చేనేత కార్మిక సంఘం అధ్యక్షులుసిహెచ్‌చినఓబయ్య, స్త్రీవిముక్తి సంఘటన నాయకులు ఎస్ ఝాన్సీ,రిషిత, బి.ధనలక్ష్మి పాల్గొన్నారు.

హౌసింగ్ డిఈ కార్యాలయాన్ని నాగలాపురం నుంచి తరలించండి

విశాలాంధ్ర- సత్యవేడు:నాగలాపురం నుంచి సత్యవేడుకు హౌసింగ్ డీఈ కార్యాలయాన్ని తరలించాలని తిరుపతి గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటేశ్వర్లు ఆదేశించారు. బుధవారం ఆయన సత్యవేడు ఎంపీడీవో కార్యాలయంలో పక్కా గృహ నిర్మాణాల ప్రగతిపై హౌసింగ్ డిఈ శ్రీనివాస రావుతో కలిసి సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమీక్షించారు.ఈ సందర్భంగా వైఎస్ఆర్సివి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి పలు సమస్యలను హౌసింగ్ పీడీ దృష్టికి తీసుకువచ్చారు.పక్క గృహాల కోసం నూత నంగా దరఖాస్తు చేసుకున్న 475 మందికి ఇండ్లు మంజూరు చేయాలన్నారు.అలాగే హౌసింగ్ కార్యాల యంలో డేటా ఎంట్రీ ఆపరేటర్ను నియమించాలన్నారు.దీనిపై హౌసింగ్ పీడీ వెంకటేశ్వర స్పంది స్తూ పక్కా గృహాల మంజూరు సంబంధించి డిపిఆర్ సిద్ధం చేసి పంపాలని హౌసింగ్ అధికారులకు సూచించారు.డేటా ఎంట్రీ ఆపరేటర్ విషయంపై జిల్లా కలెక్టర్తో మాట్లాడి నియమించడం జరుగుతుం దన్నారు. అంత మునుపు జగనన్న కాలనీలో నిర్మిస్తున్న పక్కా గృహాలన్నీ త్వరితగతిన పూర్తయ్యేలా చూడా లన్నారు .గృహ నిర్మాణాలు సంబంధించి ఎప్పటికప్పుడు లబ్దిదారులకు బిల్లులు జమ అయ్యేలా ఇంజనీ రింగ్ అసిస్టెంట్ తగు చర్యలు తీసుకోవాలన్నారు.తదనంతరం హౌసింగ్ పీడీ వెంకటేశ్వర్లు ను వైఎస్ఆ ర్సివి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి సాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్,హౌసింగ్ఏఈ వెంకటసుబ్బయ్య, పలువురు ఇంజనీరింగ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్రీ లెఫ్టుల పనులను పరిశీలించిన కమిషనర్, డిప్యూటీ మేయర్

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో మ్యూజిక్ కళాశాల, టౌన్ క్లబ్ ఫ్రీ లెఫ్టుల వద్ద చేపట్టిన సుందరీకరణ పనులను బుధవారం తిరు పతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి పరిశీలిం చారు. భాలాజీ కాలనీ సర్కిల్ మ్యూజిక్ కళాశాల ఫ్రీ లెఫ్ట్ వద్ద ఏర్పాటు చేస్తున్న సంగీత వాయిద్య పరిక ారాలను పరిశీలించి తగు సూచనలు జారీ చేసారు. టిటిడి సంగీత కళాశాల ప్రక్కన సంగీ తానికి ప్రతిబింబించే సంగీత వాయిద్య పరికరాలను వుంచడం ద్వారా ప్రజల్లో సంగీత భావన పెంపొందించ వచ్చానే భావనతో ఏర్పాటు చేయడం జరుగుతున్నదన్నారు. అక్కడే క్యాంపస్ స్కూల్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన ఐలాండ్ లో కూడా గ్రీనరిని పెంపొందించి, ఫౌంటెన్ ఏర్పాట్లకు సాధ్యా సాధ్యాలను పరిశీలించాలన్నారు. అదేవిధంగా టౌన్ క్లబ్ సర్కిల్ ఫ్రీ లెఫ్టులో గోడపై అతిపెద్ద అలిపిరి గాలి గోపురం చిత్రాన్ని వేయించడం జరిగిందన్నారు. ఫ్రీ లెఫ్టుల వద్ద పనులను త్వరగా పూర్తి చేయాలని కమిషనర్ హరిత ఐఏఎస్ ఆదేశాలు జారీ చేసారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రామస్వామి వెంకటేశ్వర్లు, హనుమంత్ నాయక్, కో ఆప్షన్ సభ్యులు ఇమామ్ సాహేబ్, మునిసిపల్ ఇంజనీర్ వెంకట్రామిరెడ్డి, డిఈ రవీంద్ర రెడ్డి పాల్గొన్నారు.

ఎర్రచందనం అక్రమ రవాణా కేసులో ముగ్గురు అరెస్టు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఎర్రచందనం అక్రమ రవాణా కేసులో పెట్లూరి గంగాధరం, యలకచర్ల వెంకటయ్య, మంగలంపెంట చిన్నబాబు అనే వారిని బుధవారం అరెస్టు చేసినట్లు శ్రీకాళహస్తి గ్రామీణ సీఐ అజయ్ కుమార్ తెలిపారు. శ్రీకాళహస్తి డీయస్పీ భీమారావు ఆదేశాల మేరకు ముందుగా అందిన సమాచారం మేరకు శ్రీకాళహస్తి మండలం మేలచ్చూరు చెరువు కట్ట వద్దకు వెళ్లగా అక్కడ ఎర్రచందనం అక్రమంగా తరలిస్తున్న ఐదు మందిని గుర్తించామన్నారు. ఇందులో ముగ్గురు పట్టుబడగా ఇద్దరు తప్పించుకున్నారన్నారు. పట్టుబడిన ఎర్రచందనం విలువ రూ.40వేలు ఉంటుదన్నారు. ఇటీవలనే 56ట కిలోల ఎర్రచందనం కూడా స్వాధీనం చేసుకున్నట్లు సీఐ అజయ్ కుమార్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ దాడుల్లో ఎస్ఐ విజయకుమార్ నాయక్, సిబ్బంది పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

గడప గడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర - వెంకటగిరి : రాష్ట్రంలో పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఘనత సీఎం జగన్ దే.మన రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్ తిరుపతి జిల్లా అధ్యక్షులు మరియు వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి పేర్కొన్నారు.రాణిపేట సచివాలయం 11వ వార్డు పరిధిలో ఉదయం 6:30 గంటలకు ఆయన ప్రతి గడప గడపకు తిరుగుతూ ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో తెలుసుకోవడం, ఏవైనా సమస్యలు ఉంటే పరిష్క రించడమే లక్ష్యంగా గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రతి గడపకి వస్తున్నానని రామ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయంటూ జనం మెచ్చుకోలు.దుష్ట చతుష్టయం ఎన్ని ఆరోపణలు చేసిన 2024లో జగనన్నకు అండగా ఉంటామన్నారు.

వివాదాస్పద దారి పరిశీలన

విశాలాంధ్ర- తిరుపతి : మండలంలోని వెంకటరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వలిపి శారధమ్మ అనే మహిళ దారికి అడ్డంగా కంప వేసిందని గ్రామస్తులు తహశీల్దార్ శ్రీనివాసులుకి వినతిపత్రం సమర్పించారు. దీంతో తహశీల్దార్ వివాదాస్పద దారిని పరిశీలించి దారికి అడ్డంగా వేసిన కంపను తొలగించాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట ఆర్ ఐ పూర్ణ తదితరులు ఉన్నారు.

మాదిగల ద్రోహి బీజేపీ

- ఎస్సీ వర్గీకరణపై కాలయాపన
- 2024లో అతిపెద్ద రాజకీయ శక్తిగా మాదిగలు
- ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు నాగరాజు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: మాదిగల ద్రోహి బీజేపీ అని... అందుకే షెడ్యూల్ కులాల వర్గీకరణ చట్టాన్ని తేవడంలో కాలయాపన చేస్తోందంటూ ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మున్నంగి నాగరాజు మండిపడ్డారు. మాదిగ సమాజాన్ని ఓటు బ్యాంకుగా చూస్తున్న రాజకీయ పార్టీలకు 2024 సార్వత్రిక ఎన్నికల్లో తమ సత్తా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ కార్యాలయంలో బుధవారం ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మున్నంగి నాగరాజు మీడియాతో మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం గద్దెనెక్కి తొమ్మిదేళ్లు గడిచిపోతున్నా పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ బిల్లు పై ప్రతిపాదన తేలేదన్నారు. ప్రస్తుతం పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నాయని... గత 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణపై హామీలు గుప్పించిన ఏ ఒక్క రాజకీయ పార్టీ కూడా ఎస్సీ కులాల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలన్న డిమాండును తెరపైకి తీసుకురాలేదని వాపోయారు. అడగకుండానే ట్రిపుల్ తలాక్, ఆర్టికల్ 370, అయోధ్య రామ మందిర నిర్మాణం, జీఎస్టీ, అగ్రవర్ణ పేదలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించిన మోదీ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు మాత్రం ఎందుకు ముందడుగు వేయడం లేదని ప్రశ్నించారు. అదేవిధంగా ఎస్సీ వర్గీకరణ చట్టం తన తండ్రి కల అన్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మాదిగల్లో తాను పెద్ద మాదిగనవుతానన్న చంద్రబాబు... మాతోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యమన్న కాంగ్రెస్ పార్టీలు ఎందుకు మౌనం వహి స్తున్నాయని నిలదీశారు. తరాలుగా మాదిగ సమాజాన్ని రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకుగా వినియోగించు కుంటూ మోసం చేస్తున్నాయే తప్ప ఒరగబెట్టిందేమీ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణకు అటు కర్ణాటక ప్రభుత్వం, ఇటు తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపగా, జగన్ ప్రభుత్వం మాత్రం మౌనం వహించడం వెనక ఆంతర్య మేంటని ప్రశ్నించారు. మాదిగలు అంటే రాజకీయ పార్టీలకు చిన్న చూపనీ, వారికిచ్చిన హామీలను అమలు పరచడంలో చిత్తశుద్ధి చూపడంలేదని విమర్శిం చారు. గత 30 ఏళ్లుగా మాదిగల రిజర్వేషన్ల కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్న మందకృష్ణ మాదిగను స్ఫూర్తిగా తీసుకుని ముందుకెళ్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర జనాభాలో 8 శాతంగా ఉన్న మాదిగలు ఒక్కసారి ఏకమైతే రానున్న ఎన్నికల్లో ఎంతటి ప్రకంపనలు సృష్టించగలమో రాజకీయ పార్టీలకు అర్థమయ్యేలా చేస్తామన్నారు. మాదిగల్లో చైతన్యం కల్పించేందుకు గల్లీ నుంచి ఢిల్లీ వరకు క్షేత్ర స్థాయి పర్యటనలు చేస్తున్నామని... ఆగస్టు రెండో వారంలో హైదరా బాద్ వేదికగా 20 లక్షల మంది మాదిగలతో విశ్వరూపం మహాస భను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆ సభ నుంచే మాదిగలు అతిపెద్ద రాజకీ య పార్టీగా ఎదిగేందుకు సమర శంఖం పూరించను న్నామని... సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమా వేశంలో ఈర్ల రాజా, జి.మధు, చంద్ర, గిరి, వెంకటముని, బాల రాజు, ఈశ్వర్,యువరాజు, బలరాం, మధు,మాతయ్యతదితరులుపాల్గొన్నారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం

విలేకరులు కావలెను

విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.

పనిచేయవలసిన మండలాలు :

తిరుపతి సిటీ, రామచంద్రాపురం, బాలాయపల్లి, డి.వి.సత్రం, నారాయణవనం, వడమాలపేట, నగరి, పెనుమూరు, ఎస్.ఆర్.పురం, పూతలపట్టు, తవణంపల్లి, యాదమరి, చిత్తూరు రూరల్, శాంతిపురం

గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి

సంప్రదించవలసిన నెంబరు: 94909 52134

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

మార్కెట్ స్థలాన్ని పరిశీలించిన సంయుక్త కలెక్టర్

విశాలాంధ్ర-పలమనేరు: నియోజకవర్గ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ వి.కోట మండలం కొంగాటం గ్రామ పంచాయతీ శివుని కుప్పం నందు గతములో మార్కెట్ యార్డు కొరకు 8.09 ఎకరాల స్థలమును కేటాయించడం జరిగిందన్నారు. అందులో భాగంగా బుధవారం సంయుక్త కలెక్టర్ మరియు అడిషనల్ జిల్లా మేజిస్ట్రేట్, చిత్తూరు జిల్లా వారు మార్కెట్ యార్డు కొరకు కేటాయించిన స్థలమును సందర్శించి పరిశీలించడమైనది. ఈ కార్యక్రమంలో పలమనేరు ఆర్డీవో శివయ్య,వి.కోట మండల తాసిల్దార్, కొంగాటం గ్రామ పంచాయతీ సర్పంచ్, ఏఎంసీ చైర్మన్ వీ . హేమంత్ కుమార్ రెడ్డి, ఏఎంసి ఉపాధ్యక్షులు పుష్పలతా ఆంజనేయులు, నారాయణ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి,సి.వీణా, మండలంలోని రైతులు కిషోర్ రెడ్డి, పలమనేరు మార్కెట్ యార్డు కార్యదర్శి వి.సంజీవ కుమార్, వ్యాపారస్తులు సిబ్బంది పాల్గొన్నారు.

సోలార్ ప్లాంట్ ఏర్పాటు కోసం స్థల పరిశీలన

విశాలాంధ్ర - పుంగనూరు:-పట్టణం లోని సమ్మర్ స్టోరేజ్ ప్రాంతంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటు కోసం విద్యుత్ శాఖ ఓ ఎస్ డి విజయ్ భాస్కర్ రెడ్డి జానపద కళల చైర్మన్ కొండవీటి నాగభూషణం మూడ చైర్మన్ వెంకట్ రెడ్డి యాదవ్ మున్సిపల్ చైర్మన్ అలీమ్ భాష మంత్రి వ్యక్తిగత కార్యదర్శి చంద్రహాస్ తో కలిసి బుధవారం రోజున స్థలం పరిశీలన చేశారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఓఎస్డి విజయ్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర విద్యుత్ శాఖ భూగర్భ గనులు అటవీ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు పట్టణ పరిధిలో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయడం కోసం స్థల పరిశీలన చేపట్టడం జరిగిందన్నారు మున్సిపల్ పరిధిలో విద్యుత్ బిల్లులు చెల్లించడం కొరకు ప్రతి సంవత్సరం 30 లక్షల వ్యయం అవుతుందని అలాగే నీటి సరఫరా కొరకు విద్యుత్ వాడకం అధికంగా ఉందని వాటి వినియోగం తగ్గించడం కోసం విద్యుత్ ఉత్పత్తి చేయడం కొరకు సోలార్ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ ప్లాంట్ ద్వారా మున్సిపల్ ఖర్చును తగ్గించి మిగిలిన నగదును పట్టణ అభివృద్ధి కొరకు ఖర్చు చేయడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు సోలార్ ప్లాంట్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసి ప్రజలకు వినియోగించడం లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వక్ బోర్డ్ జిల్లా చైర్మన్ ఎండి అమ్ము పట్టణ సచివాలయాల కన్వీనర్ వరదరెడ్డి కౌన్సిలర్ జేఎన్సి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటు పై అవగాహన

విశాలాంధ్ర - సోమల : సదుం సోమల చౌడేపల్లి మండలం సమైక్య పరిధిలో (మినిస్ట్రీ ఆఫ్ స్మాల్ స్కేల్ మైక్రో ఎంటర్ప్రైజెస్) పైన అవగాహన కార్యక్రమంను సోమల వెలుగు కార్యాలయంలో జిల్లా అధికారులు నిర్వహించారు.అందులో భాగంగా ఈ మండల పరిధిలో ఉన్న సభ్యులు సామూహికంగా చేస్తున్న జీవనోపాదులను గుర్తించి అనగా చెరుకు పంట పండించడం, చింతపండు, తేనె సేకరణ వంటి పనులు చేసే కుటుంబాలను గుర్తించి అలాంటి సభ్యులను సంఘటితం చేసి వారికి ఒక కామన్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటుచేసి తద్వారా మెరుగైన జీవనోపాదుల కల్పన చేసి అదనపు ఉపాధి అవకాశాలను పెంపొందించడానికి దోహదపడే కార్యక్రమాలపై సభ్యులతో చర్చించడం జరిగినది. మహిళలు ఉత్పత్తి చేస్తున్న ఉత్పత్తులకు సాంకేతిక పరిజ్ఞానం అందించడం మార్కెటింగ్ సౌకర్యం కల్పించడం వంటి వాటిపై సామూహికంగా ప్రణాళికలు చేసుకోవడానికి సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ ఎం ఈ అడిషనల్ డైరెక్టర్ కుమార్, అధికారులు విజయ్ కుమార్, వెంకటేష్, ఏ.పి.ఎం శివ ఎంపిపి ఈశ్వరయ్య మాజీ మార్కెట్ చైర్మన్ లు అమాస మోహన్, నాగేశ్వరరావు, ఎం.డి.ఓ నాగరాజు, మధు సుధన్, సూరి సంఘమిత్ర లు మండల సమాఖ్య కార్యదర్శి గౌరీ, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పర్యటన విజయవంతం చేయండి: మున్సిపల్ చైర్మన్

విశాలాంధ్ర- పుంగనూరు: మున్సిపల్ పరిధిలోని 31 వార్డులలో ఐదు రోజులు పాటు వార్డు పర్యటన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గురువారం నుండి చేపట్టడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ అలీమ్ భాష మీడియా ప్రకటనలో తెలియజేశారు. గురువారం రోజు ఉదయం ఏడు గంటలకు పట్టణ పరిధిలోని హనుమంతరాయ దిన్నే శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయం నుండి వార్డు పర్యటన ప్రారంభం కావడం జరుగుతుందని పార్టీ నాయకులు కార్యకర్తలు వార్డు కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులు సచివాలయ కన్వీనర్లు వార్డు వాలంటీర్లు అందరూ తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

డీకే చైతన్య ఆదికేశవులను కలిసిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర -పలమనేరు : ప్రముఖ పారిశ్రామికవేత్త మనవరాలు డీకే ఆదికేశవులు నాయుడు మనవరాలు డీకే చైతన్య ఆది కేశవుల నాయుడు బెంగళూరులోని ఆయన నివాసంలో బుధవారం ఉదయం పెద్దపంజాణి మండలం తుర్లపల్లి గ్రామానికి చెందిన టిడిపి యువ నాయకుడు పగడాల ప్రవీణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర -కార్వేటినగరం: విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని డీసీఈబీ కార్యదర్శి (పాఠశాల హెచ్ఎం) కే. హేమారెడ్డి అన్నారు. బుధవారం షికారుల చిన్నారులు కత్తెరపల్లి ఉన్నత పాఠశాలలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఆదరణకు సంచారజాతులైన షికారులు కూడా విద్యనభ్యసించడానికి ముందుకొస్తున్నారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్ద పీట వేసి మహిళల పెరిట అమ్మఒడి, విద్యాకానుక, వసతిదీవెన వంటి సౌకర్యాలు కల్పించడంతో సమాజానికి దూరంగా ఉంటూ విద్యపై ఆశక్తి లేకుండా ఉన్న వారు కూడా నేడు విద్యనభ్యసించడానికు ముందుకు రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అనంతరం వెదురుకుప్పం మండలం మొరవ గ్రామ సమీపంలో ఉన్న షికారీ కాలనీకి చెందిన ఇద్దరు షికారులు తమ పిల్లలను పాఠశాలలో చేర్పించారు. అలాగే వసతిగృహంలో చేర్పించారు.

అంతిమ యుద్ధానికి సిద్ధం కండి

విశాలాంధ్ర- పలమనేరు :మాదిగల విశ్వరూపం మహాసభకు జయప్రదం చేయాలనిఅభినవ అంబేద్కర్ మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ మాదిగల ఆకాంక్ష ఎస్సీ వర్గీకరణ సాధించేందుకు మాదిగలంతా అంతిమ యుద్ధానికి సిద్ధం కావాలని కోరారు. అదేవిధంగా వర్గీకరణ సాధించే బాటలో ఆగస్టు 2వ వారం హైదరాబాదులో 30 లక్షల మంది మాదిగలతో తలపెట్టిన మాదిగ విశ్వరూపం మహాసభకు తరలి రావాలని ఎమ్మార్పీఎస్ ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు పిలుపు నివ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పలమనేరు నియోజకవర్గం ఎం ఎస్ పి, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మార్పీఎస్ రుద్రపోగు సురేష్ మాదిగ తెలిపారు. అదేవిధంగా ఎమ్మార్పీఎస్ పలమనేరు నియోజకవర్గం ఇంచార్జ్ యువరాజు మాదిగ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

తాగిన మైకంలో గొడవలు ,గాయాలు

విశాలాంధ్ర - సోమల : సోమల లో కూలీ పనులు వచ్చి త్రాగిన మైకంలో ట్రాక్టర్ డ్రైవర్లు ఒకరినొకరు దూషించుకొంటు గాయ పడిన సంఘటన చోటు చేసుకుంది. వివరాలు లోకి వెళితే కలికిరి మండలం, తుమ్మలపేట గ్రామానికి చెందిన ఎల్లయ్య మరియు కలికిరి కి చెందిన నలుగురు మొత్తం ఐదుగురు ట్రాక్టర్ లు తీసుకొని సోమల మండలం నగిరిండ్ల వద్దకు వచి మట్టిని తోలుతూ ఉండేవారని, ప్రతిరోజు సాయంత్రం నాలుగు ట్రాక్టర్లు అక్కడే ఉంచి, ఒక ట్రాక్టర్ లో అందరూ కలిసి కలికిరికి వెళ్లేవారని, ఈ క్రమంలో ఫిర్యాది ఎల్లయ్య, నరసింహులు అనే డ్రైవరు తో ఈరోజు సాయంత్రం నీ ట్రాక్టర్లో అందరూ వెళ్లవలసిందిగా మా యజమాని కుమార్ చెప్పినాడని, నరసింహులు తో చెప్పగా, అప్పటికే మద్యం తాగి ఉన్న నరసింహులు మైకంలో నీవు ఎవరు నాకు చెప్పే దానికి అని, ఏల్లయ్యను గొడుగుతో కొట్టి, చేతులతో కొట్ట గా గాయపడ్డారు. ఈ క్రమంలో ఆయన ఫిర్యాదు మేరకు నరసింహులు పై హెడ్ కానిస్టేబుల్ బాల చంద్రయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యోగా జీవనశైలిని మారుస్తుంది:కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు: రోజువారీ జీవన విధానాన్ని సరైన దారిలో ముందుకు తీసుకువెళ్లడానికి యోగా తోడ్పడుతుందని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ తెలిపారు.బుధవారం స్థానిక పి వి కె ఎన్ ప్రభుత్వ కళాశాలలో డిప్లొమా ఇన్ యోగా సర్టిఫికేట్ ల ప్రధానోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ విచ్చేసిన కలెక్టర్ మాట్లాడుతూ క్రమశిక్షణ, ఆరోగ్యం, మంచి నడవడిక నేర్చుకోవడంలో యోగా దోహదపడుతుందన్నారు. త్వరలో వారానికి ఒక కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. పి వి కె ఎన్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ డా. పి.జీవనజ్యోతి మాట్లాడుతూ యోగా నేర్చుకోవడం ఒక దివ్యమైన విధానమని, అటువంటి యోగా శిక్షణ పి వి కె ఎన్ కళాశాలలో నిర్వహిస్తుండడం చాలా గర్వకారణం అన్నారు. యోగా అసోసియేషన్ ఆఫ్ చిత్తూరు వ్యవస్థాపక కార్యదర్శి శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ యోగా అసోసియేషన్ ప్రారంభ వికాసాలను కష్ట నష్టాలను సభికులకు వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ విద్యార్థులకు సర్టిఫికేట్లను ప్రధానం చేశారు. ఈ సర్టిఫికేట్ల ప్రధానం కార్యక్రమంలో కళాశాల యోగా కొ ఆర్డినేటర్ డా మోహన్ బెహ్రీ, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అమూల్ పాల డైరీలతో పాడి రైతులకు లాభాలు:జేసి

విశాలాంధ్ర - వి. కోట : రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతులకు పాలకు నాణ్యమైన ధర కల్పించే దిశగా రాష్ట్రం మొత్తం ప్రారంభించిన అమూల్ పాల డైరీలకు పాలు సరఫరా చేసి మంచి ఆదాయం పొందాలని జెసిసి. శ్రీనివాసులు కోరారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన జగనన్న పాలు వెల్లువ అవగాహన కార్యక్రమం లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి మండల స్థాయి దాకా వాలంటీర్లు వెలుగు సిబ్బంది సచివాలయ సిబ్బంది ప్రతి ఒక్కరూ పాడి రైతులను చైతన్యపరిచి అమూల్ డైరీలకే పాలు పోసే విధంగా చూడాలన్నారు. అముల్ సంస్థ దేశంలోనే అతిపెద్ద పాలు ఉత్పత్తిదారుల సహకార సంస్థ అని తెలుపుతూ అమూల్ సంస్థ సహకార సంఘాల తోడ్పాటుతో పనిచేస్తుందని తెలిపారు. అమూల్ సంస్థ లాభాలను డివిడెంట్లు రూపంలోనూ బోనస్ రూపంలోనూ రైతుల ఖాతాలోకే నేరుగా జమ చేస్తుందని తెలిపారు. అమూల్ సంస్థ ప్రతినిధి లక్ష్మీకాంత్ మాట్లాడుతూ ప్రైవేట్ డైరీలు సిండికేట్ గా ఏర్పడి రైతులను దోపిడీ చేస్తున్నాయని గిట్టుబాటు ధరలు అందించలేక పోతున్నాయని అమూల్ డైరీ రైతుల కోసం ఏర్పాటుచేసిన డైరీ గా తెలిపారు. సరఫరా ఎక్కువమందిని అమూల్ డైరీ కి పాలు పోసే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు సంక్షేమ శాఖ డైరెక్టర్ జిల్లా సహకార అధికారి, అమూల్ సంస్థ సిబ్బంది స్థానిక తాసిల్దార్ చిట్టిబాబు, ఎంపిడిఓ వినోద తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతులకు

గిట్టుబాటు ధర కల్పించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యం:జెసి

విశాలాంధ్ర - రామకుప్పం : జగనన్న పాల వెల్లువ కార్యక్రమం లో భాగంగా పాడి రైతులు ఉత్పత్తి చేసే పాల ధర పై చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి పశువుల అభివృద్ధి కి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు పరిచి పాడి రైతులు ఉత్పత్తి చేస్తున్న పాలకు మంచి ధర కల్పించేందుకు జగనన్న పాల వెల్లువ కార్యక్రమం ద్వారా పాల సేకరణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా దేశంలో మొదటి స్థానంలో ఉన్న అమూల్ సంస్థ తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుందని ఇందులో భాగంగానే పాడి పరిశ్రమ రైతులు ఉత్పత్తి చేసే పాలకు మంచి ధర కల్పించడం జరుగుతుందని ఇప్పటి కే మండల పరిధిలో 18 సొసైటీల ద్వారా 104 0 మంది రైతులు తమ పేర్లను నమోదు చేసుకోవడం జరిగిందని వలువురు రైతులు అమూల్ సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన సొసైటీల కు పాలు పోస్తున్నారని మిగిలిన రైతులకు వాలంటీర్లు వీఆర్వో లు ఈ ప్రక్రియను వేగవంతం గా పూర్తి చేసి రైతులకు అవగాహన కల్పించి అమూల్ సంస్థకు పాలు పోసే విధంగా అవగాహన కల్పించాలని ఆదేశాలు జారీ చేశారు కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ జెడి.ప్రభాకర్, డివిఓ. లక్ష్మి, డిసిఓ.బ్రహ్మానంద రెడ్డి,డిడి ఓ.రవి చంద్ర, మండల తహసీల్దార్ మురళి, ఎంపీపీ సుబ్రహ్మణ్యం, జడ్పీటిసి నితిన్ , మండల వైసీపీ అధ్యక్షులు బాబు రెడ్డి , కో కన్వీనర్ చంద్రారెడ్డి, వాలంటీర్లు సెక్రటరీలు వీఆర్వోలు సంఘమిత్రలు తదితరులు పాల్గొన్నారు.

సురక్ష పథకం పేద ప్రజలకు వరం

విశాలాంధ్ర - గంగాధరనెల్లూరు : జగనన్న సురక్ష పథకం పేద ప్రజలకు వరంలాంటిదని ఎంపీడీవో శ్రీదేవి, తహసిల్దార్ ఇన్ననాథన్ లు అన్నారు. మండలంలోని గంగాధరనెల్లూరు, బాల గంగనపల్లె సచివాలయాల్లో సర్పంచ్ లు సుబ్రమణ్యం, శేఖర్ ల ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం బుధవారం జరిగింది.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకం ద్వారా 11 రకాల సర్టిఫికెట్లు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ప్రభుత్వం ద్వారా ఉచితంగా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ హరిబాబు, డిటి తులసీరామ్, మండల పరిషత్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సుధాకర్, మండల జేసీఎస్ ఇన్చార్జ్ వెంకటేష్ రెడ్డి, ఈవోపీఆర్డి శివయ్య, పంచాయతీ సెక్రటరీ అంజాద్ బాషా, చిట్టెమ్మ , సచివాలయ అధికారులు , వాలంటీర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సేవే లక్ష్యంగా దూసుకుపోతున్న ఎన్వీఆర్ ట్రస్ట్



విశాలాంధ్ర - పుంగనూరు : పుంగనూరు మండలం, చదళ్ల గ్రామానికి చెందిన డాక్టర్ యన్ వేణుగోపాల్ రెడ్డి యొక్క సేవా కార్యక్రమాలు నియోజకవర్గ స్థాయిలో నిర్విరామంగా కొనసాగుతున్నా యి. అనేక పురాతన ఆలయాలకు విరాళాలు ఇవ్వడమే కాకుండా చాలామంది నిరుపేదల ఆరోగ్యం కొరకు కూడా తమవంతు ఆర్థికంగా సహాయం చేయడం నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుంది .వాటిలో భాగంగానే, చౌడేపల్లి కు చెందిన రాధిక ఆరోగ్యం కొరకు 15 వేల రూపాయలు ,చౌడేపల్లి మండలం వడ్డి వారి పల్లి గ్రామానికి చెందిన మహేష్ చదువు కోసం 10వేల రూపాయలు , లద్దిగం కు చెందిన సంజయ్ చదువు కోసం 10 వేల రూపాయలు, అదేవిదంగా పుంగనూరు పట్టణం లో కొత్త ఇండ్లు కు చెందిన వైష్ణవి చదువు కోసం 15 వేల రూపాయలు, కొత్తపేట కు చెందిన కల్పన చదువు కోసం 10 వేల రూపాయలు, కాంపౌండ్ కు చెందిన మెహర్ తాజ్ చదువు కోసం 10 వేల రూపాయలు, నాగప్పళ్ళంకు చెందిన చంద్రకళ చదువు కోసం 10 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది.పుంగనూరు మండలం శాంతినగర్ లో నూత నంగా నిర్మిస్తున్న గంగమ్మ ఆలయ నిర్మాణం కొరకు 15 వేల రూపా యలు ఇవ్వడం జరిగింది అంతేకాకుండా, చౌడేపల్లి మండలం చింతమాకుల పల్లి గ్రామంలో నిర్మిస్తోన్న గంగమ్మ ఆలయ నిర్మాణం కోసం 10 వేల రూపాయలు అందజేయడం జరిగింది ఈ సంధ ర్భంగా డాక్టర్ వేణు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ మా ట్రస్ట్ సభ్యుల సహకారంతో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగు తాయి అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్వీఆర్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి శివకుమార్ రెడ్డి, నరేంద్ర రెడ్డి, నారాయణ రెడ్డి, వెంకట రెడ్డి, విరూపాక్ష, జయ పాల్ రెడ్డి, శంకర్ రెడ్డి,తోపుమటం చిన్నా, భాస్కర్ రెడ్డి, వెంకట రమణ రెడ్డి, చంద్ర మోహన్ రెడ్డి, వెంకట రెడ్డి , సందీప్ రెడ్డి, కిషోర్ రెడ్డి,కృష్ణారెడ్డి, చిట్టి మరియు మిత్రులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో ప్రజా సమస్యలు పరిష్కారం

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోనీ 14వ సచివాలయ పరిధిలో అలాగే మండలంలోని సింగరి గుంట సుగాలి మిట్ట పరిధిలో మున్సిపల్ చైర్మన్ హలీం భాష మండల ఎంపీపీ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం సాగింది. ఈ కార్యక్రమంలో పట్టణ పరిధిలో దాదాపు 300 మంది వివిధ సర్టిఫికెట్లకు దరఖాస్తు చేసుకోవడంతో వారందరికీ అధికారుల ద్వారా అప్పటికప్పుడే మంజూరు చేయించి పంపిణీ చేయడం జరిగింది. అలాగే మండలంలోని సింగరగుంట సుగాలమిట్ట పంచాయతీ పరిధిలో వివిధ సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేసుకున్న 600 మందికి సర్టిఫికెట్లు మంజూరు చేసి అప్పటికప్పుడే పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ హలీం భాష ఎంపీపీ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రాష్ట్రవ్యాప్తంగా తీసుకుని రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జానపద కళల చైర్మన్ కొండవీటి నాగభూషణం వికెఎం అభివృద్ధి కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి యాదవ్ మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్ రెడ్డి ఎంపీడీవో నారాయణ ఎమ్మార్వో సీతారాం జెడ్పిటిసి జ్ఞాన ప్రసన్న చంద్రారెడ్డి యాదవ్ మార్కెట్ కమిటీ చైర్మన్ అమర్నాథ్ రెడ్డి వక్ బోర్డు చైర్మన్ వైస్ చైర్మన్ కొండవీటి నాగేంద్ర కౌన్సిలర్లు జేఎన్సి నర్సింహులు ఆదిలక్ష్మి నాయకులు శ్రీనివాసులు రాజంపేట పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర - వి. కోట: మండలంలో విద్యుత్ లో ఓల్టేజ్ సమస్య పరిష్కారానికి అలాగే నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందించేందుకు మండల పరిధిలోని తోటకనుమ గ్రామపంచాయతీ లోని కస్తూరినగరం వద్ద సుమారుగా 30 కోట్ల రూపాయల అంచనాతో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి బుధవారం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతుల మీదుగా భూమి పూజ చేశారు. గతంలో కలికిరి నుండి శాంతీపురం సబ్ స్టేషన్ కు అక్కడ నుండి వి. కోట కు విద్యుత్ సరఫరా అందేదని ప్రస్తుతం ఇక్కడ నిర్మించే సబ్ స్టేషన్ కు కలికిరి నుండి కస్తూరి నగరం సబ్ స్టేషన్ కు విద్యుత్ సరఫరా వస్తూ నేరుగా వి.కోట, బైరెడ్డిపల్లి మండలాల్లోని సుమారు పదహైదు సబ్ స్టేషన్ లకు లో ఓల్టేజ్ తో కూడిన నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుతుందన్నారు. రెండు మండలాల్లోని వ్యవసాయానికి అలాగే పరిశ్రమలకు అంతరాయం లేని విద్యుత్ అందుతుందన్నారు. కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు యన్.వెంకటే గౌడ మాట్లాడుతూ పలమనేరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహకారంతో పాటు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రోత్సాహం చాలా ఉందన్నారు. కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు రెడ్డప్ప, డిసిసిబి చైర్మన్ రెడ్డమ్మ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొగసాల కృష్ణమూర్తి, పలమనేరు మార్కెట్ కమిటీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి,మండల పార్టీ కన్వీనర్ బాలగురునాథ్, ముదరందొడ్డి సింగల్ విండో డైరెక్టర్ గోపిరెడ్డి, వి. కోట వైస్ ఎంపిపి తమిమ్ ఖాన్, తోటకనుమ సర్పంచ్ భాగ్యమ్మ సుబ్రహ్మణ్యం, మండల సచివాలయాల కన్వీనర్ కిషోర్ గౌడ, స్థానిక ఎంపిటిసి హరినాద్ గౌడ, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

డిజిటల్ టెక్నాలజీబోధన విద్యార్థులకు ఉపయోగకరం



విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు:- డిజిటల్ టెక్నాలజీతో విద్యా బోధన విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎంఈఓ పోకల తాతయ్య అన్నారు. పులిచెర్ల మండలం కల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం రొంపిచర్ల, పులిచెర్ల మండలంలోని ఉన్నత పాఠశాల నుండి భౌతిక రసాయన ఉపాధ్యాయులకు క్లస్టర్ రిసోర్స్ (సి ఆర్ సి) సమావేశాన్ని మండల విద్యాశాఖ అధికారి పోకల తాతయ్య సందర్శించినట్లు పాఠశాల ఇంచార్జిప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ తెలిపారు. ఈ సమావేశంలో “డిజిటల్ టెక్నాలజీ- నిత్యజీవిత వినియోగం” అనే అంశంపై భౌతిక రసాయన శాస్త్రాల బోధనలో “డిజిటల్ కంటెంట్”ను విద్యార్థులకు అందించుటకు ఉపాధ్యాయులు వనపర్తి వెంకట సిద్దులు, రహ్మత్ భాషా, గురయ్య తయారుచేసిన ప్రాజెక్టులను పరిశీలించి, అవి తరగతిగది బోధనలో విద్యార్థులకు ఏ మేరకు ఉపయోగపడతాయో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భౌతిక రసాయన శాస్త్రాలలోని భావనలను బోధించునప్పుడు విద్యార్థుల్లో సృజనాత్మకత, తార్కిక ఆలోచన, నిత్యజీవిత అన్వయానికి సరిపడే విధంగా మరియు బిలో యావరేజ్ ,యావరేజ్, అబౌవ్ యావరేజ్ విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని బోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సమావేశంలో క్లస్టర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రామకుప్పం ఎస్ఐగా శ్రీనివాస్

విశాలాంధ్ర - రామకుప్పం : మండల నూతన ఎస్ఐ గా వి. శ్రీనివాస్ బుధవారం భాద్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రొంపిచెర్ల ఎస్ఐ గా భాద్యతలు నిర్వహిస్తున్న తనను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బదిలీపై రామకుప్పం మండల ఎస్ఐ గా రావడం జరిగిందని అందరి సహకారంతో మండల పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఇక్కడ ఎస్ఐ గా పనిచేసిన కృష్ణయ్య పుంగనూరు నియోజకవర్గం రొంపిచెర్లకు బదిలీ పై వెళ్లారు.

కాశీ విశ్వేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలం దేవళం పేట శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయంలో ఉదయం స్వామివారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. కాశీ విశ్వేశ్వర స్వామికి, కాశీ విశాలాక్షి అమ్మవారికి, మహాగణపతికి పంచామృతాభిషేకం ప్రత్యేక అలంకరణ మంత్రపుష్పము నిర్వహించి అర్చనలు ,పూజలు జరిపి నైవేద్యం సమర్పించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఫణి ప్రకాష్ శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

శిక్షణను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-కార్వేటినగరం: స్థానిక ఐటీఐ కళాశాల ఆవరణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్కిల్హబ్ను నిరుద్యోగ, యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా స్కిల్హబ్ కోఆర్డినేటర్ టీ. అబ్దుల్ అన్నారు. బుధవారం ఐటీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ కల్పన కోసం స్కిల్ హబ్ సంస్థ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణతో పాటు స్కిల్ ఇండియా సర్టిఫికేషన్. అలాగే కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఎస్ఎస్సీ, ఐటీఐ, ఇంటర్మీడియట్, ఇతర విద్యార్హత కలిగిన 18 నుంచి 35 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న అభ్యర్థులు రిజస్ట్రేషన్ కొరకు 8142509017 ఫోన్ నంబర్ను సంప్రదించాలని సూచించారు. ఆయన వెంట ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ మనోహర్రెడ్డి, ఎంపీడీవో మోహనమురళీ ఉన్నారు.

సామూహిక జీవనోపాదులపై అవగాహన

విశాలాంధ్ర-చౌడేపల్లి : సదుం సోమల చౌడేపల్లి మండలం సమైక్య పరిధిలో (మినిస్ట్రీ ఆఫ్ స్మాల్ స్కేల్ మైక్రో ఎంటర్ప్రైజెస్) పైన అవగాహన కార్యక్రమాన్ని స్థానిక ఐకెపి భవనంలో నిర్వహించారు మండలాల పరిధిలో ఉన్న సభ్యులు సామూహికంగా చేస్తున్న జీవ నోపాదులను గుర్తించి అనగా చెరుకు పంట పండించడం, చింతపండు, తేనె సేకరణ వంటి పనులు చేసే కుటుంబాలను గుర్తించి అలాంటి సభ్యులను సంఘటితం చేసి వారికి ఒక కామన్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటుచేసి తద్వారా మెరుగైన జీవనోపాదుల కల్పన చేసి అదనపు ఉపాధి అవకాశాలను పెంపొందించడానికి దోహదపడే కార్యక్రమాలపై సభ్యులతో చర్చించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎం ఈ అడిషనల్ డైరెక్టర్ కుమార్, సర్ఫ్ అధికారులు విజయ్ కుమార్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డిఎంకె తులసి వెంకటేష్ మధు సూరి హరి శివ నర్సోత్తమ రెడ్డి పాల్గొన్నారు.

గొర్రెల మంద పై వీధి కుక్కలు దాడి

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం లోని ఇరికిపెంట పంచాయతీ వడ్డిపల్లిలో అదే గ్రామానికి చెందిన కృష్ణయ్య, నగేష్ కు జీవనోపాధి కొరకు 30 గొర్రెల ను పెంచు కొనుచున్నారు. ఇలా ఉండగా గత రాత్రి గ్రామము లోని కుక్కలు గొర్రెల దొడ్డి లో దాడి చేసి దాదాపు 10 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. అలాగే 8 గొర్రెల కు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలిసిన వెంటనే గ్రామ ఎంపిటిసి హరినాథ్ పశు వైద్యాధికారి కి సమాచారం ఇవ్వగా వారు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని గాయపడ్డ గొర్రెల కు ప్రథమ చికిత్స చేశారు. మందులు వాడాలని రైతు నగేష్ కు తెలిపారు. చనిపోయిన గొర్రెలను ఆహారం గా తీసుకోకూడదని సహాయ పశు వైద్యాధికారి శ్రీనివాసులు తెలిపారు. వీరి వెంట పశు వైద్యాధికారి ని చందన ప్రియ సిబ్బంది పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా పరిశీలన

విశాలాంధ్ర - గంగాధర్ నెల్లూరు : మండలంలోని విరక నెల్లూరు సచివాలయ పరిధిలో బుధవారం నాడు బి ఎల్ ఓ వెంకటపతి ఓటర్ల జాబితాను పరిశీలించారు ఎవరైనా మృతి చెందిన వారి ఓటర్లను అదేవిధంగా ఇతర రాష్ట్రాల్లో శాశ్వతంగా స్థిరపడ్డ ఓటర్లను తొలగిస్తామన్నారు ఓటర్లు జాబితాలో మార్పులు చేర్పులు ఉంటే సరి చేసుకోవచ్చని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బూత్ స్థాయి సిబ్బంది పాల్గొన్నారు

DOCUMENT MISSING

Under Instructions from my client Mrs. S. Anusuya age 49. w/o Krishnaiah @ Jaganadhan. Residing at Door No:1-21-a. Aretamma Colony. Puttur - 517 583. A.P. states that she had misplaced her original sale deed resisted at Sub-Register office Tirumangalam, Madurai District Tamil Nadu, vide document No. 1544/1993, when she going by bus to puttur to tirupathi in 23.07.2023 after returning to her house later she tried to find the find that said document but it result in vein. If anybody finds this missing document kindly contact me in the below given no and inform me immediately.

D. Bharath kumar, Advocate, M.S. No: 191/2012 Cell No: 9384750779.

సకాలంలో పన్నులు చెల్లించండి: కమిషనరు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: సకాలంలో పన్నులు చెల్లించి పురపాలక సంఘం అభివృద్ధికి సహకరించాలని కమిషనరు బాలాజీ నాయక్ బుధవారం విజ్ఞప్తి చేశారు. శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలో బకాయిలు అధికంగా ఉన్నందున వసూళ్ల కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. పన్ను వసూళ్ల కోసం వీరు వచ్చినపుడు ప్రజలు సహకరించి చెల్లించాలని కోరారు. పన్ను సకాలంలో చెల్లించకపోతే ప్రతి మాసానికి అపరాధ రుసుముతో పాటుగా చెల్లించవలసి వస్తుందన్నారు. కొళాయి పన్నులు అధికంగా ఉన్న ఇళ్ళకు గల కనెక్షన్ ను తొలగించామన్నారు. పన్నుదారులు కేవలం మార్చిలోనే చెల్లిస్తామని చెబుతున్నారని... కానీ అప్ప టికే వడ్డీ జమ కాబడుతుందన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి సకాలంలో పన్ను చెల్లించి పురపాలక సంఘ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి పి.యం.వి. నారాయణ రెడ్డి, రెవె న్యూఇన్స్పెక్టర్ బి.బాల చంద్రయ్య,రవికాంత్,ఇంజనీరింగ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణా చట్ట రీత్యా నేరం: డిఎస్పి

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: మానవ అక్రమ రవాణా చట్టరీత్యా నేరమని శ్రీకాళహస్తి డీయస్పీ భీమారావు అన్నారు. ప్రపంచ బాలల అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకుని బెంగళూరుకు చెందిన చైల్డ్ రైట్స్అండ్యు (క్రై) సంస్థ సహకారంతో ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో బుధవారం గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భ ంగా భీమారావు మాట్లాడుతూ... బాలల అక్రమ రవాణా అనేది తప్పిపోయిన పిల్లలు, బాల కార్మికులు, అపహరణ, వాణిజ్యపరమైన లైంగిక దోపిడీ, పిల్లలపై ఇతర నేరాల వంటి సమస్యలతో ముడిపడి ఉన్న అంశమన్నారు. దీనిని అరికట్టవలసిన భాద్యత అందరిదీ అన్నారు. బాలల, మహిళల అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. అనుమానాస్పద వ్యక్తులు తారసపడితే వెంటనే తెలియచేయాలని కోరారు. క్రై, ప్రగతి సంస్థలు పిల్లల కొరకు చేస్తున్న సేవలు కొనియాడదగినవని అభినందించారు. ప్రగతి డైరెక్టర్ కేవీ రమణ మాట్లాడుతూ... తమ సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ బాలల అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శ్రీకాళహస్తి, రేణిగుంట, ఏర్పేడు మండలాలలో ఈ నెల 26 నుంచి 31 వ తేది వరకు బాలలఅక్రమరవాణాచట్టం గురించి అవగాహన కార్యక్ర మాలు పిల్లలకు డ్రాయింగ్ పోటీలు, ర్యాలీలు చేపట్టడం, సంబం దిత శాఖలతో సమన్వయ సమావేశాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్ర మంలో ప్రగతి కోఆర్డినేటర్ తులసి రామ్ రెడ్డి, మండల కో-ఆర్డినేటర్లు ప్రభాకర్,శిరీష,జయలక్ష్మి,సిబ్బందివెంకటేష్,రామయ్య,సురేష్పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత: తహసిల్దార్

విశాలాంధ్ర - బుచ్చినాయుడుకండ్రిగ : అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను బుధవారం పట్టుకున్నారు. మండలంలో ఇటీవల కాలంలో అక్రమంగా ఇసుక రవాణా జోరుగా సాగుతు న్నాయి. కాంట్రాక్టర్లు ద్వార ఇసుక వ్యాపారుల అక్రమ దందాలతో రోడ్డు, భవ నాల తదితర అభివృద్ధి నిర్మాణ పనుల పేరు చెబుతూ ఇతర ప్రాంతాల కాంట్రాక్టర్లు ఎలాంటి అనుమతులు లేకుండా అక్ర మంగా, ఇసుక రవాణా చేపడుతూ అక్రమార్కులు లక్షలు గడిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు.మండలంలో కాళంగి నది నుండి ఇసుక అక్రమ రవాణ దందా విచ్చలవిడిగా జరుగుతున్నది. ఈ సందర్భంగా తహసీల్దార్ భార్గవి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో గృహ నిర్మాణా లకు వైయస్సార్ జగనన్న గృహ నిర్మాణాల కొరకు ప్రత్యేక అనుమతులు మంజూరు చేస్తారు. కానీ నిబంధనలన్నీ పాటిం చకుం డానే కాంట్రాక్టర్లుఇష్టారాజ్యంగా ఎలాంటి అనుమతులు లేకుం డా కాళంగి నది నుండి ఇసుక అక్రమంగా తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు, ఇసుక కావాలంటే కచ్చితంగా రెవిన్యూ అనుమతులు పొంది, ఇసుకను తీసుకువెళ్లాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా అక్రమ ఇసుకదారులు పై చర్యలు తీసుకుంటామన్నారు.

మణిపూర్ సంఘటనపై బగ్గుమన్న అంగన్వాడీ కార్యకర్తలు

విశాలాంధ్ర- సత్యవేడు: మణిపూర్ రాష్ట్రంలో ఇటీవల చోటుచేసుకున్న అమానవీయ సంఘటనల పట్ల సత్యవేడు మండల అంగన్వాడీ కార్యకర్తల పలువురు బగ్గుమన్నాయి.బుధవారం పట్టణంలోని రామనగర్ అంగనవాడి కేంద్రం వద్ద జరిగిన సెక్టార్ సమావేశం నేపథ్యంలో మధ్యాహ్న భోజనం సమయంలో సిఐటియు ఆధ్వర్యంలో మణిపూర్ సంఘటనపై అంగనవాడి కార్యకర్తలు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా సిఐటి యు డివిజన్ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ మణిపూర్ లో జరిగిన అమానవీయ సంఘటన దారుణమన్నారు. కొందరు పైసాచికలు మహిళలను నగ్నంగా ఊరేగించడం సభ్య సమాజం తలదించుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు.మహిళలను నగ్నంగా ఊరేగించిన వారిని గుర్తించి సరైన శిక్ష పడేటట్టు చేయాలన్నారు.ఈ సంఘటనలపై ప్రస్తు తం మణిపూర్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగింద న్నారు. దోషులను శిక్షించడంతోపాటు చోటు చేసుకుంటున్నా మరణహోమం ఆపి ప్రశాంత వాతావరణం తీసుకురా వాల న్నారు. స్వయాన బిజెపి ఎమ్మెల్యేలే మణిపూర్ లో జరిగిన సంఘటన ఒక్కొక్కటి బయట పెడుతుంటే మత విద్వేషాలు రగలే ప్రమాదం ఉందన్నారు.మణిపూర్ సంఘటనపై న్యాయమూర్తి జోక్యం చేసుకునే పరిస్థితి వచ్చింది అంటే వ్యవస్థ అక్కడ ఏ విధంగా పనిచేస్తుందో బోధపడు తుంద న్నారు.మణిపూర్ ప్రజలను ప్రశాంత వాతావరణకు తీసుకురావడానికి అందరూ ప్రయత్నం చేయాలని డిమాండ్ చేశారు.ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం రంగంలోకి దిగి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంతమ్మ, అనురాధ, భారతి,ఝాన్సీ, నాగరాజు మంజుల,విజయ, భువన, చందామురై,భవననిర్మాణ కార్మిక సంఘం తిరుమలరెడ్డి, శేఖర్, మునుస్వామి,కుమారుసుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమలలో నిబంధనల మేరకు భద్రతా ప్రమాణాలు ఉండాలి: కలెక్టర్

జిల్లాలో పరిశ్రమలకు సంబంధించిన 71 క్లైములకు రూ.4.07 కోట్లు ఆమోదం

విశాలాంధ్ర - తిరుపతి : పి.ఎం.ఈ.జి.పి రుణాలను లక్ష్యాల మేరకు సకాలంలో గ్రౌన్డింగ్ చేయాలని, పరిశ్రమలలో భద్రత ప్రమాణాలు నిబంధనల మేరకు అమలు చేయాలని, తదనుగు ణంగా సంబంధిత అధికారులు తనిఖీలు చేయాలని జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి అన్నారు. బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్లో జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డి.ఐ.ఈ.పి.సి). సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఉపాధి కార్యక్రమం (పి.ఎం.ఈ.జి.పి.) సమీక్షిస్తూ లబ్దిదారుల దరఖాస్తులు అందిన వాటిని అర్హత మేరకు సత్వరమే యూనిట్లు మంజూరు, పెండింగ్ దరఖాస్తుల గ్రౌన్డింగ్ చేయాలని ,ఈ ఆర్థిక సంవత్సరం నిర్దేశించబడిన లక్ష్యాలను చేరుకునేలా ప్రణా ళిక బద్ధంగా పనిచేయాలని మరియు ఎల్.డి.ఎం. వాటికి అనుబం ధ బ్యాంకులు లోన్లు ఇచ్చేలా సత్వరమే గ్రౌండింగ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సింగిల్ డెస్క్ విధానంలో ఏప్రిల్ 2023 నుండి 255 పరిశ్రమలకు గాను 224 అనుమతులు ఇచ్చామని మరో 28 పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. పరిశ్రమల పరిశీలన కమిటీకి అందిన మేరకు 71 పరిశ్రమలకు ప్రోత్సాహ కాలు రూ.4.07 కోట్లు అందించడానికి నేడు ఆమోదం తెలిపారు. పెట్టుబడి సబ్సిడీ 19, విద్యుత్ సబ్సిడీ 23, వడ్డీ రాయితీ 22, సేల్స్ టాక్స్ 5, స్టాంప్ డ్యూటీ 2 యూనిట్లకు ఆమోదించారు. క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమం ఏర్పేడు మండలం మధవమాల కింద వుడ్ కార్వింగ్ క్లస్టర్, కాపర్ వేజెల్స్ క్లస్టర్ ఎర్రమరెడ్డి పాలెం, రేణిగుంట మండలం, వెంకటగిరి శారీ ప్రింటింగ్ మరియు డైయింగ్ క్లస్టర్, నారాయణవనం పవర్ లూమ్ క్లస్టర్ ఏర్పాటుకు చేపట్టిన చర్యల పురోగతిపై సమీక్షించారు.జిల్లాలో పరిశ్రమలు భద్రత ప్రమాణాలు అమలు చేయాలని, ప్రమాదాల నివారణకు తరచూ సంబంధిత అధికారులు సేఫ్టీ మెజర్మెంట్ పై అవగాహన కల్పించి తప్పని సరిగా నిబంధనల మేరకు అమలు జరిగేలా చూడాలని ఆదేశించారు. ఈ సందర్భంగా డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రామకృష్ణ రెడ్డి వివరిస్తూ గత నెల సమావేశం నుండి నేటికి 10 పరిశ్రమల తనిఖీలు చేశామని, మరిన్ని తనిఖీలు చేసి పరిశ్రమల భద్రత ప్రమాణాలు అమలు అయ్యేలా చర్యలు చేపడతామని తెలిపారు. పరిశ్రమలకు సంబంధించిన అనుమతులు వివిధ శాఖల అధికారుల వద్ద ఉన్న పెండింగ్ అంశాలు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. తిరుపతి ఏపిఐఐసికి సంబంధించి ఒక పరిశ్రమ స్థాపనకు 1.19 ఎకరాలు స్థలం కేటాయింపుకు ఆమోదంతో 2.34 కోట్ల పెట్టుబడితో ప్రారంభించేలా 29 మందికి ఉపాధి కల్పన జరుగుతుందని తెలిపారు. ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ లు ఏర్పాటు కొరకు ప్రభుత్వం సూచించిన నేపథ్యంలో జిల్లాలోని రెండు ప్రాంతాలలో 3 -5 ఎకరాలు ప్రభుత్వ భూమి రేణిగుంట ఏర్పేడు శ్రీకాళహస్తి పరిసర ప్రాంతాల్లో గుర్తించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల అధికారి ప్రతాప్ రెడ్డి, జోనల్ మేనేజర్ ఏపిఐఐసి తిరుపతి చంద్రశేఖర్, లీడ్బ్యాంకు మేనేజర్ సుభాష్, సహాయ కమిషనర్,కార్మికశాఖ క్రిష్టారెడ్డి, జిల్లా అగ్నిమాపక అధికారి రమ ణయ్య తదితరఅధికారులు,వివిధపరిశ్రమలప్రతినిధులుపాల్గొన్నారు.

వంశీకి మోహిత్‌రెడ్డి పరామర్శ

విశాలాంధ్ర - రామచంద్రాపురం: మండలం కమ్మపల్లి పంచాయతీ దేసూరి కండ్రిగకు చెందిన వైఎస్ఆర్ పార్టీ అభిమాని వంశీ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ఈ క్రమంలో తిరుపతి సాయిసుధ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వంశీని ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పరామర్శించారు. బుధవారం ఆసుపత్రికి చేరుకున్న మోహిత్ రెడ్డి వంశీకి అందిస్తున్న వైద్య సేవలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను కోరారు. అధైర్య పడకని, నేనున్నానంటూ వంశీకి భరోసా కల్పించారు. ప్రమాదంలో నీతో అమ్మ కూడా వుందని తెలిసింది.. ఆమెకు ఎలా ఉందంటూ వంశీని ఆరా తీశారు. అమ్మకు చిన్నపాటి దెబ్బలు మాత్రమే తగిలాయని వంశీ వివరించారు. వాహనాల్లో వెళ్ళే సమయంలో జాగ్రత్తగా వెళ్లాలంటూ మోహిత్ రెడ్డి సూచించారు. మోహిత్ రెడ్డి వెంట తిరుపతి రూరల్ వైస్ ఎంపీపీ విడుదల మాధవ రెడ్డి తదితరులు ఉన్నారు.

అర్చక కుటుంబానికి 30 వేలు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - వాకాడు: పేద అర్చక కుటుంబానికి 30 వేలు ఆర్థిక సాయం చేసిన రుక్మిణమ్మ మండల పరిధి లోని బాలిరెడ్డి పాళెంలోని శ్రీ పట్టాభిరామాలయం కేంద్రంగా నడపబడుతున్న శ్రీ సీతారామధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా కొండేపి మండలం గుర్రప్పడియ గ్రామంలోని శ్రీ కోదండ రామాలయం అర్చక స్వామి అనారోగ్య సమస్యలతో బాధపడుతూ,ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న దీవి శ్రీనివాసాచార్యులు అనే అర్చకునికి రుక్మిణమ్మ దాతృత్వంతో సంస్థ ప్రతినిధి తిరుపతి జిల్లా అర్చక సలహా మండలి సభ్యులు దీవి అనంతబాబు 30 వేల రూపా యలను అందించారు. కొండేపి మండలం అర్చక నాయ కులు, స్థానిక పురోహితులు పరాంకుశం నాగార్జునాచార్యులు చేతులమీ దుగా ఈ ఆర్థిక సహాయాన్ని అందిస్తూ, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న అర్చక కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన దాత రుక్మి ణమ్మకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్ర మంలో వాకాటి హేమంత్ కుమార్,సరళ, విజయ, వంశీప్రియ, షణ్వీత తదితరులు పాల్గొన్నారు.

తిరుమలలో విశ్రాంతి గృహం ప్రారంభం

విశాలాంధ్ర - తిరుపతి: తిరుమలలో జగదీష్ నారాయణి విశ్రాంతి గృహాన్ని టీటీడీ ఛైర్మన్ వైవి.సుబ్బారెడ్డి బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా హైదరాబాద్‌కు చెందిన దాతలు ఓంప్రకాష్ అగర్వాల్, సునీతా అగర్వాల్ కలిసి ఛైర్మన్‌ను ఘనంగా సత్కరించారు. రిసెప్షన్ డెప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఓఎస్డీరామకృష్ణ, వీజీఓలు బాలిరెడ్డి, గిరిధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు

విశాలాంధ్ర- తిరుమల కల్చరల్: తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని బుధవారం ఉదయం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. కర్ణాటక దేవాదాయ శాఖ మంత్రి రామలింగారెడ్డి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ఎంపీ లగడపాటి రాజగోపాల్. ఎమ్మెల్యే జక్కంపూడి రాజా. స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి వేద పండితులు రంగనాయక మండపంలోస్వామివారితీర్థప్రసాదాలతోపాటుజ్ఞాపకలనుఅందజేశారు.

ముక్కంటి సేవలో రజక సంఘం నేత అంజిబాబు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని బుధవారం ఆంధ్రప్రదేశ్ రజక ఐక్యవేదిక అధ్యక్షులు పాతపాటి అంజిబాబు, కమిటీ సభ్యులు దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. కాగా వీరికి శ్రీకాళహస్తి నియోజకవర్గం రజక కులవృత్తుల సంఘం వ్యవస్థాపకులు సంజాకుల బాలసుబ్రమణ్యం తీర్థ ప్రసాదాలు, స్వామి అమ్మవార్ల చిత్రపటం అందజేశారు.

టీడీపీ నుంచి వైసీపీలో చేరిక

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణం రాజీవ్ నగర్, 26వ వార్డుకు చెందిన సుమారు 30 కుటుంబాల వారు బుధవారం తెలుగు దేశం పార్టీ నుంచి వైసీపీలో చేరారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి వీరికి కండువా కప్పి వీరిని పార్టీలోకి ఆహ్వానించారు. వైసీపీలో చేరిన వారిలో శేఖర్, సత్యరాజ్, దేవేంద్ర, వేలు, నరేష్, రాజా, సాయి, వెంకటేష్, మారయ్య, శ్యామల, సుబ్బు ,గోపి, మునిరాజా, ధన, సతీష్, రాజమ్మ, నాగ, రాజేష్, నాగమ్మ, మునెమ్మ, మాతమ్మ, విజయ, అంకమ్మ, కవిత, సులోచన తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...జగనన్న సంక్షేమ పథకాలు, అలాగే శ్రీకాళహస్తిలో బియ్యపు మధుసూదనరెడ్డి చేస్తున్న అభివృద్ధి, సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై వైసీపీలో చేరుతున్నట్లు చెప్పారు. వచ్చే ఎన్నికల్లో బియ్యపు మధు విజయానికి తమవంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాండురంగ, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించండి

-బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ఆ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. 'ఇంటింటికీ మీ బొజ్జల' కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆయన ఏర్పేడు మండలం జంగాలపల్లె పంచాయతీ శ్రీనివాసపురంలో పర్యటించారు. శ్రీనివాసపురం ప్రజలు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. టీడీపీ మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ పథకాలతో ప్రజల బతుకులు బాగుపడుతున్నాయన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాంలో తప్ప... వైసీపీ పాలనలో అభివృద్ధి జాడే లేదన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే శ్రీకాళహస్తిని అభివృద్ధి బాటలో నడిపిస్తామన్నారు. మంచి మనసుతో తనను ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు నైనారు పొన్నారావు, రెడ్డివారి గురువారెడ్డి, చెంచయ్య నాయుడు, ధనంజయులు నాయు డు, పాపి రెడ్డి, శివ శంకర్ రెడ్డి, సూరి నాయుడు, నైనార్ బాలాజీ రావు, కృష్ణవేణి, నరసింహనాయుడు, చంద్రయ్య, అశ్వత్థామ, గుణ యాదవ్, మునెయ్య, వెంకటేష్, ప్రభాకర్, బట్ట కృష్ణయ్య, సుబ్బరా మయ్య, హరి, వెంకటముని, సురేష్, రాఘవులు, గురవయ్య, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భవన నిర్మాణాల్లో పురోగతిలేని సమీక్షలు ఎందుకు?

సమీక్షలకే పరిమితం అవుతున్న అధికారుల తీరుపై సర్వత విమర్శలు

విశాలాంధ్ర- సత్యవేడు:సత్యవేడు మండలంలో పలు ప్రభుత్వ భవన నిర్మాణాలు నత్తనడకే నయమని పించేలా కొనసాగుతున్నాయి.భవన నిర్మాణాలపై తరచూ అధికారులు సమీక్షలు జరుపుతున్న పురోగతి నామమాత్రంగా ఉంటుంది.ఇందులో భాగంగానే బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ భవన నిర్మాణాల పురోగతిపై ఎంపీడీవో చంద్రశేఖర్,ఆర్డబ్ల్యూఎస్ డీఈ మురళీధర్,ఎంఈఓ రవి, హౌసింగ్ ఏఈ వెంకటసుబ్బయ్య తదితరులు సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్షలో గ్రామ సచివా లయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు,పంచాయతీ సెక్రటరీలు,వెల్ఫేర్ అసిస్టెంట్లు హాజరయ్యారు. ముఖ్యంగా మండల ంలో ప్రస్తుతం కొనసాగుతున్న సచివాలయ భవన నిర్మాణాలు,పక్కా గృహ నిర్మాణాలు,హెల్త్ సెంటర్లు, గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో మంజూరైన పనులు,నాడు నేడు రెండవ విడతలో మంజూరైన పనుల పురోగతిపై సమీక్ష జరిగింది.అయితే పక్కా గృహ నిర్మాణానికి సంబంధించి పలు జగనన్న కాలనీలో గృహ నిర్మాణాలు నత్త నడకన సాగుతున్నాయి.దీంతోపాటు సచివాలయ భవన నిర్మాణాలు మండలంలో నాలుగైదు మినహా మిగిలిన నిర్మాణాలన్నీ ప్రస్తుతం పెండింగ్లోపడ్డాయి.కన్నవరం గ్రామంలో సచివాలయ భవన నిర్మాణం పునాదులకే పరిమితమైతే,దాసుకుప్పంలో గ్రౌండ్ ఫ్లోర్ పూర్తి చేసుకొని ఏడాది పూర్తయిన మొదటి అంతస్తు ప్రారంభం కానీ పరిస్థితి ఎదురైంది.అలాగే హెల్త్ సెంటర్ నిర్మాణాలు కూడా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అని చందాగా మారింది.నాడు నేడు రెండవ విడతలో మంజూరైన పలు అంగనవాడి భవనాల మరమ్మతుకు సంబంధించి కొన్ని పనులు జరిగిన పూర్తికాని పరిస్థితి ఏర్పడింది.గ్రామ సచివాల య భవన నిర్మాణాలకు సంబంధించి గత రెండేళ్లుగా పనులు జరగకపోయినా సంబంధిత అధికారులు దీనిపై నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరించడం విమర్శలు దారితీస్తోంది. నిర్మాణా లకు సంబం ధించి గుత్తే దారులు చేతులెత్తేస్తున్న తదుపరి చర్యలు తీసుకోవడంలో అధికారులు పట్టించుకోకపోవడం విమర్శలకు దారి తీస్తోంది. పైగా ప్రభుత్వ భవన నిర్మాణాలకు సంబం ధించి సచివాలయ అసిస్టెంట్ ఇంజనీర్ పై భారం మోపి అధికారులు కుర్చీలకే పరిమితం కావడంతో ఎక్కడా కూడా ఆశించిన మేరకు పనులు జరగని పరిస్థితి తలెత్తుతుంది.ఈ నేపథ్యంలో తరచూ సమీక్ష నిర్వహిం చడం వల్ల ప్రయోజనం ఏమిటి అని ప్రశ్నిస్తు న్నారు.క్షేత్రస్థాయిలోకి వెళ్లి నిర్మాణాలకు సంబంధించి పరిస్థితి అంచనా వేసి చర్యలు తీసుకోవడంలో అధికారులు మీనమేషాలు లెక్కించడంతో ఇప్పటివరకు కూడా మండలంలో ఒక్క గ్రామ సచివాలయ భవనానికి రిబ్బన్ కటింగ్ చేసే భాగ్యం ప్రజాప్రతినిధులకు లేకుండా పోతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సమీక్షతోపాటు క్షేత్రస్థాయిలో పరిస్థితి అంచనా వేసి భవన నిర్మాణాలు పూర్తి అయ్యేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

విశాలాంధ్ర తిరుపతి జిల్లా



రానున్న ఎన్నికల్లో ప్రతి ఓటు కీలకమే: కురుగొండ్ల

విశాలాంధ్ర - వెంకటగిరి : దొంగ ఓట్ల గుర్తింపు , ఇష్టానురీతిలో ఓట్ల తొలగింపులు, డోర్ నెంబర్ లేకుండా ఓట్లు, ఇలా వెలుగు చూస్తున్న అధికార పార్టీ అక్రమాలపై బీఎల్ఏలు అప్రమత్తంగా ఉండాలని వెంకటగిరి మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇంఛార్జీవర్యులు శ్రీ కురు గొండ్ల రామకృష్ణ లిపేర్కొన్నారు . మంగళవారం వెంకట గిరిటౌన్లోని పార్టీ కార్యాలయం నందు వెంకటగిరి పట్టణం మరియు వెంకటగిరి రూరల్ మండల బూత్ స్థాయి ఏజెంట్లకు మరియు బూత్ కన్వీనర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిం చారు .అనంతరం కురుగొండ్ల రామకృష్ణ గమాట్లాడుతూ వెంకటగిరి పట్టణ మరియు వెంకటగిరి రూరల్ మండల పరిధిలో ప్రతి బూత్ స్థాయిలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసేం దుకు ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు.ప్రస్తుతం గ్రామాలలో సమగ్ర సర్వే కార్యక్రమం శుక్రవారం నుండి ప్రారంభమైందని ఈ కార్యక్రమం ఆగస్టు 21 వరకు జరుగుతుందన్నారులి ఓటర్ల జాబితాలో అనేక తప్పులు అక్రమాలతో పాటు దొంగ ఓట్లను తెలుగుదేశం పార్టీ వెలుగు లోకి తీసుకువచ్చిందన్నారతగిన ఆధారాలతో ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడంతో పాటు గతంలో ఎన్నడూ లేని విధంగా ఇంటింటికి వెళ్లి ఓటర్ పరిశీలన చేపట్టాలని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేశారన్నారు.ఓటర్ జాబితాలో అవకతవకలకు పాల్పడిన నేపథ్యంలో ఓటరు సమ గ్ర సర్వేకు ఎన్నికల కమిషన్ ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేసిందన్నారు. వెంకటగిరి పట్టణము మరియు వెంకటగిరి రూరల్ మండలంలోని 72 టిడిపి బూత్ స్థాయి ఏజెంట్లు మరియు బూత్ కన్వీనర్లు ఈ కార్యక్రమంలో క్రియాశీలకంగా పాల్గొని సరైన ఓటర్ల జాబితా రూప కల్పనలో తమ వంతు భాగస్వాములుగా చేరాలన్నారు.

మంచి నాయకుడుని కోల్పోవడం బాధాకరం: పులివర్తి నాని

విశాలాంధ్ర - చంద్రగిరి : తపసి సత్యనారాయణ రెడ్డి తెలుగుదేశం పార్టీకి విధేయుడుగా ఉంటూ అందరికీ ఆదర్శంగా నిలిచారని అలాంటి నాయకుడు మరణించడం చాలా బాధాకరమని చిత్తూరు పార్లమెంటు అధ్యక్షులు చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జి పులివర్తి నాని ఆవేదన వ్యక్తం చేశారు. తొండవాడ మాజీ సర్పంచ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు తపసి సత్యనారాయణరెడ్డి హఠాన్మరణం అత్యంత బాధాకరమని తెలుగుదేశం పార్టీ చిత్తూరు జిల్లా పార్లమెం టరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. బుధవారం తొండవాడలోని తపసి సత్యనారాయణ రెడ్డి స్వగృహంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొండవాడ మాజీ సర్పంచ్ తపసి సత్యనారాయణ రెడ్డి హఠాన్మరణం అత్యంత దురదృష్టకరం, బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచ్‌గా పార్టీలకి అతీతంగా మంచి పేరు, ప్రఖ్యాతులు సంపాదించిన సత్యన్న మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటు దురదృష్టకరమన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తూ పార్టీ నాయకులతో కలసి చిత్ర పటానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ఎప్పుడు పార్టీ అండగా ఉంటుందని పులివర్తి నాని భరోసా ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పెళ్ళిల్లు గురించి మాట్లాడటం అసమర్థతకు నిదర్శనం

- జనసేన ఉమ్మడి నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర - వెంకటగిరి : ఈ ప్రభుత్వంలో జరిగే తప్పులను వారాహి ప్రజా యాత్రలో ప్రశ్నిస్తే కుటుంబ విషయాలను గజ్జి కుక్కలు మాదిరిగా సిఎం జగన్ మొదలు పెదన ఎంఎల్ఏ మంత్రి జోగి రమేష్ దాకా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నాలుగు పెళ్ళిల్లు అంటూ సభల్లో మాట్లాడటం వారి అసమ ర్థతకు నిదర్శనంఅని జనసేన ఉమ్మడి నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకటేశ్వర్లు అన్నారు.జనసేన వెంకటగిరి పార్టీ కార్యాలయం లో ఆయన మాట్లాడుతూ గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగిరమేష్ తనశాఖకు వచ్చిన కేంద్రం లక్షా ఎనభైవేల ఏడు వందల పది హేను గృహాలను మంజూరు చేస్తే మీ ప్రభుత్వం లబ్ధిదారులకు ఇవ్వటం చేత కాక కేవలం 2167 గృహాలను కట్టించారంటే ఈ ప్రభుత్వం కు పేదలు అంటే ఎంత ప్రేమో అర్ధమవుతోందని విమర్శించారు. ఎక్కడా అభివృద్ధి అనేది కానరాకుండా చేసే విధం గా పాలన చేస్తోందని ఎద్దేవా చేశారు.జగన్మోహన్‌రెడ్డి తన తండ్రిని రిలయన్స్ వారే చంపారని రిలయన్స్ సంస్థపై దాడిచేసి తాను సిఎం అయ్యాక రిలయన్స్ అధినేత తో చేతులు కలిపి రాజ్య సభ సీటును వారికే యిచ్చే శారని జగన్ ఎలాంటి వాడో దీని తోనే తెలిసి పోయింద న్నారు.స్వంత చిన్నాన్న నే రాజకీయాలకు అడ్డంగా వున్నడని గొడ్డలి పోటు వేసి చంపి అప్పటి ప్రభుత్వం పై తోసేసే కుట్రలు చేశారనివిమర్శి ంచారు. జనసేన అధినేత రెండో వారాహి యాత్ర లో సందించిన వాలంటీర్ ల తో జరుగుతున్న డేటా చోరీ పై సందించిన బాణానికి కుసాలు తో సహా కదలడం తో పవన్ కళ్యాణ్ నాలుగు పెళ్ళి లు అంటూవిమర్శలకుదిగడం తప్పుడు కేసులు కోసం కుట్రలు చేయటం ప్రజలుగమనిస్తున్నారన్నారు.

మత సామరస్యానికి ప్రతీక పీర్ల పండుగ

పీర్ల ఊరేగింపులో పాల్గొన్న టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని

విశాలాంధ్ర - చంద్రగిరి : మత సామరస్యానికి ప్రతీకగా పీర్ల పండుగ జరుపుకుంటారని తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. తిరుపతి రూరల్ మండలం, సి.మల్లవరం పంచాయితీలో మొహర్రం పండుగను గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. సుధవారం ముస్లింలు ప్రత్యేకంగా ఉపవాస దీక్షలు చేపట్టారు. కాలూరు క్రాస్ నుంచి పీర్లను ఊరేగింపుగా ముస్లిం పేటకు తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పులివర్తి నాని మాట్లాడుతూ ముస్లింలు హిందువులు కలిసి జరుపు కునే పండుగ పీర్ల వండుగ అని పేర్కొన్నారు.అధికారంలోకి వచ్చిన 6నెలల్లో షాదీ మహల్.. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన 6 నెలలో ముస్లిం పేటలో షాదిమహల్ నిర్మిస్తానని పులివర్తి నాని హామీ ఇచ్చారు. అలాగే పీర్లచావడికి కాంపౌండ్ వాల్, గ్రామంలో మురుగు నీరు నిల్వలేకుండా డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మణిపూర్ నిందితులను కఠినంగా శిక్షించాలి: సిఐటియు

విశాలాంధ్ర-సూళ్లూరుపేట : మణిపూర్ మహిళలపై అమానుష కాండకు పాల్పడిన వారిని కఠి నంగా శిక్షించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వందవాసి నాగరాజు పేర్కొన్నారు. మహిళలను పిల్లలను వివక్షణ లేకుండా 150 మందిని హత్య చేశారని ఈ హింసాఖండకు నిరసనగా బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో యుటిఎఫ్,జె.వి. వి,అన్ని ప్రజాసంఘాలు ఏకమై నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. సిఐటియు కార్యాలయం నుండి బజారు వీధులుగా ర్యాలీని నిర్వ హించి బస్టాండ్ ఆవరణలో మానవహారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడు తూ ఇంత అరాచకం జరుగుతున్న బిజెపి ప్రభుత్వం వంతం పడుతున్నారని ఎద్దేవా చేశారు.ఈ విషయం మీద పార్లమెంట్లో చర్చ లేదని అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం జగన్ సర్కార్ కూడా మారణ హోమానికి మాకు సంబంధం లేనట్లుగా వ్యవహరిస్తున్నారని, నోరు మెదపలే దని,చంద్రబాబు, పవన్ బిజెపి ప్రభుత్వానికి వత్తాసు పలుకుతున్నారని ఎద్దేవ చేశారు.మణిపూర్ లో ఆడపిల్లను అమానుషంగా చంపిన వైనం 73 రోజుల తర్వాత బయటకు వచ్చిందని ఇది బిజెపి ప్రభుత్వానికి తార్కానమని ఆయన అన్నారు.మైనార్టీలు, క్రిస్టియానిటీలు, మహిళలు, పిల్లలపై దాడిని తీవ్రంగా ఖండించారు.ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా కమిటీ సభ్యులు సుంకర అల్లేయ్య, అంగన్వాడి జిల్లా నాయకురాలు మేకల హైమావతి,సీఐటీయూ మండల అధ్యక్ష కార్యదర్శులు రమణయ్య, లక్ష్మయ్య, నాయకులు బి.పద్మనాభయ్య, సాంబశివయ్య,చంద్రశేఖర్, రాజశేఖర్, మునేయ్య తదితర అన్ని సంఘాల నాయకులు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.